క్లుప్తంగా

గంగజాతరకు రండి మేడం!

● మంత్రి రోజాకు జాతర కమిటీ ఆహ్వానం

పుత్తూరు రూరల్: ఈనెల 12, 13వ తేదీల్లో పుత్తూరులో నిర్వహించనున్న గంగజాతరలో పాల్గొనాలని జాతర కమిటీ సభ్యులు మంగళవారం మంత్రి ఆర్కే రోజాను ఆహ్వానించారు. నగరిలోని ఆమె నివాసానికి వెళ్లి సంప్రదాయబద్ధంగా ఫలపుష్పాలతో కరపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు మురళీ ఆచ్చారి, వెంకటేష్, సుధాకర్, టీవీఆర్, నరసింహారావు, విక్కీ, మురళీరెడ్డి, చిన్నా, శీన, మనోహర్‌రెడ్డి, రమేష్‌బాబు పాల్గొన్నారు.

అందరినీ చల్లగా చూడమ్మా..!


అన్నదానం చేస్తున్న మంత్రి రోజా

పుత్తూరు రూరల్: అందరినీ చల్లగా చూడాలని గ్రామ దేవత శ్రీఆరేటమ్మను ప్రార్థించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడా శాఖ మంత్రి ఆర్‌కే రోజా తెలిపారు. మంగళవారం పుత్తూరు గ్రామదేవత ఆరేటమ్మ ఆలయ బ్రహ్మోత్సవం సందర్భంగా మంత్రి రోజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ కె.మనోహర్‌రెడ్డి, సభ్యుల ఆధ్వర్యంలో మంత్రి రోజాకు ఆలయ మర్యాదలు చేశారు. అంతకు ముందు ఆలయ కమిటీ సభ్యులు మంత్రి రోజాకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్ జయప్రకాష్, ఆలయ కమిటీ సభ్యులు చిన్న, కనకయ్య, జయశంకర్, రత్నం, లోకేశ్వరి, భారతి, మోహన, వార్డు కౌన్సిలర్ జయలక్ష్మి, ఎంఎల్‌ఓ దిలీప్‌మొదలి, కన్వీనర్ ఏకాంబరం, ద్రౌపదీదేవి, ఈశ్వరాలయం కమిటీ చైర్మన్లు లారీమోహన్, రమేష్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల సంక్షేమం


లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న నాయకులు

కార్వేటినగరం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే పేదలకు సంక్షేమం, న్యాయం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ అన్నారు. మంగళవారం ఎల్.ఆర్ పేట పంచాయతీలో లబ్ధిదారులకు నూతన పింఛన్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మురగయ్య, చందురాజు, ధనశేఖర్‌వర్మ, మాజీ సర్పంచ్ అంకయ్య, జేజేలు రెడ్డి, మోహన్ పాల్గొన్నారు.

పరివర్తన తేవడమే లక్ష్యం


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పుత్తూరు రూరల్: రాష్ట్రంలో సారా అనేది లేకుండా చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని, ఇందుకు అనుగుణంగా ప్రజల్లో పరివర్తన తేవడమే ప్రభుత్వ లక్ష్యమని సీఐ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం వేణుగోపాలపురం, విద్యుత్ సదాశివపురం గ్రామాల్లో స్థానిక అధికారులు కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడారు. సారా, గంజాయి వంటి మత్తు పదార్థాలు వినియోగించినా, అమ్మినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీటి జోలికి వెళితే కుటుంబాలు నాశనమవుతాయనేది గుర్తెరగాలని హితవు పలికారు. సమాజంలో నేరస్తులుగా కాకుండా తలెత్తుకు బతికేలా తమవారికి మహిళలు తెలియజెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఈబీ సీఐ కృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

డీఈఓ తీరు మారకుంటే ధర్నా

చిత్తూరు రూరల్: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయల విషయంలో డీఈఓ వ్యవహారశైలి మారకుంటే విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినాయకులు హెచ్చరించారు. మంగళవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. గురు పూజోత్సవానికి ఎంపిక చేయడంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందన్నారు. దీనిపై డీఈఓని సంప్రదిస్తే కనీసం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డీవైఈఓ కార్యాలయ సిబ్బంది అవినీతిపై గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు పట్టించుకోలేదని మండిపడ్డారు. ఈ విషయాన్ని రీజనల్, రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళితే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను సస్పెండ్ చేస్తామని డీఈఓ బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరుల్ మనీ, జిల్లా గౌరవాధ్యక్షుడు టి.చిన్నస్వామి, జిల్లా అధ్యక్షుడు మురళి, ప్రధాన కార్యదర్శి భాస్కర్, అదనపు కార్యదర్శి ప్రభుకుమార్, ఉపాధ్యక్షులు షణ్ముగం, నాగరాజు, కుమార్ పాల్గొన్నారు.

గురువును మించిన దైవం లేదు



మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులతో మంత్రి ఆర్‌కే రోజా, సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు

● నవసమాజ నిర్మాణంలో గురువులే కీలకం
● మంత్రి ఆర్‌కే రోజా

నగరి: 'గురువును మించిన దైవం లేదు.. గురువులు వేసిన విద్యాపునాదితోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు' అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. మంగళవారం స్థానిక కస్తూరి కల్యాణ మండపంలో ఎంఈఓ శ్రీదేవి అధ్యక్షతన గురుపూజోత్సవం నిర్వహించారు. ఐదుగురికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు, 15 మందికి మండల స్థాయి అవార్డులు ప్రదానం చేసి మంత్రి సత్కరించారు. అలాగే ఇద్దరు విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానించారు. ఆమె మాట్లాడుతూ, సమాజంలో గురువులకు ప్రత్యేకస్థానం ఉందని, తానీ స్థాయిలో ఉండడానికి గురువులే కారణమని వారిని స్మరించారు. విద్యారంగంలో ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల ఫలాలు విద్యార్థులకు అందించి, వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. చీమను చూసి క్రమశిక్షణ, భూమిని చూసి ఓర్పు, చెట్టుని చూసి ఎదగడం, ఉపాధ్యాయులను చూసి సుగుణాలు నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అవార్డులు రానివారు టీచర్లు చింతించాల్సిన అవసరం లేదని లేదని, వారి బోధనతో రాణించిన ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుడికి అవార్డేనన్నారు. 'నాడు -నేడు' ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఇంగ్లిష్ మీడియం బోధన, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి గురువులే కారణమని కొనియాడారు.. ఉపాధ్యాయులపై నమ్మకంతోనే ప్రభుత్వం పర్యవేక్షణ బాధ్యతను వారికి అప్పగించిందన్నారు. ప్రభుత్వ విధానాలను ఉపాధ్యాయులు పెద్ద మనసుతో అర్థం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, ఎంపీపీ భార్గవి, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ లీలామాధవి, ఎంఈఓ నమశ్శివాయం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగరి: ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన గురు పూజోత్సవంలో ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడారు. కళాశాల ప్రాంగణంలోని సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, ముడిపల్లె గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో..

పుత్తూరు రూరల్: విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించే గురుతర బాధ్యత గురువులదేనని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులురెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రిన్సిపల్‌తోపాటు విశ్రాంత ప్రిన్సిపల్ పి.సుబ్రమణ్యంనాయుడు, రవివర్మ మాట్లాడారు. కళాశాల అధ్యాపకులను సన్మానించారు. వైస్ ప్రిన్సిపల్ వీరయ్య, అధ్యాపకులు నరసింహులు, శాంసన్‌రాజు, నాగేశ్వరరావు, దేవకి, సుజన, విద్యార్థులు పాల్గొన్నారు.

నింద్ర: నవ సమాజ స్థాపనే ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని ఎంపీపీ దీప అన్నారు. మంగళవారం స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. మండలంలోని 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీపీ ఘనంగా సన్మానించి మాట్లాడారు. తహసీల్దార్ అమరేంద్రబాబు, ఎంపీడీఓ అరుణ, ఎంఈఓలు వసుమతి, శ్రీధర్‌రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్వేటినగరం మండలంలో..

కార్వేటినగరం: విద్యాబోధనలో వైవిధ్యాన్ని తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులకు మార్గదర్శకుడిగా నిలిచారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ అన్నారు. మంగళవారంని కేఎం పురం ఉన్నత పాఠశాలలో సర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించి ఆయన మాట్లాడారు. పిల్లలకు జన్మనిచ్చేది తల్లిదండ్రులైతే ప్రయోజకులను చేసేది మాత్రం గురువులేనన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కృషి ఎంతో ఉందన్నారు. హెచ్‌ఎం సునీత, మండల కో-ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ విజయకుమార్, ఎంపీటీసీ ఆనంద్, మాజీ సర్పంచ్ కందయ్య, నాయకులు, ఉపాధ్యాయులు గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు. అలాగే కత్తెరపల్లె, పాదిరికుప్పం, ఆర్కేఎస్సార్, కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాల, డైట్, ప్రభుత్వ డిగ్రీకళాశాల, ఆర్కే ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఘనంగా గురుపూజోత్సవం

వెదురుకుప్పం: ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీపీ నాగరాణి, జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్ సన్మానించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఎంపీడీఓ సుధాకరరావు, ఎంఈఓలు ఉమామహేశ్వరరావు, దామోదరం పాల్గొన్నారు. చవటగుంటలోని డాక్టర్ వైఎస్సార్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ అన్నపూర్ణశారద ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

పాలసముద్రం: ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆమువాల హైస్కూల్‌లో హిందీ ఉపాధ్యాయుడు యువరాజ్‌ను సన్మానం చేశారు. ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్ కుమార్ పాల్గొన్నారు.

కార్వేటినగరం: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న గిరిబాబును ఎంఈఓ విజయకుమార్ అభినందించారు. గంగమాంబాపురం ప్రాథమిక పాఠశాలలో ఆయన్ను సన్మానించారు.

శ్రీరంగరాజపురం: 49 కొత్తపల్లిమిట్ట హెచ్‌ఎం శాంతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ ఢిల్లయ్య పాల్గొన్నారు.


కార్వేటినగరం : కేఎం పురం ఉన్నత పాఠశాలలో..


నగరి : ముడిపల్లె జెడ్పీ హైస్కూలులో...


పుత్తూరులో జ్ఞాపికలు అందుకున్న అధ్యాపకులు


పాలసముద్రంలో..


కార్వేటినగరంలో గిరిబాబును సన్మానిస్తున్న ఎంఈఓలు


జీడీనెల్లూరులో..


శ్రీరంగరాజపురంలో..

గంగాధరనెల్లూరు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అనిత ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని జరుపుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీ, ఎంపీడీఓ శ్రీదేవి, ఎంఈఓ అంజనేయులు శెట్టి, వైస్ ఎంపీపీ హరిబాబు, గంగాధరం పాల్గొన్నారు.


నింద్ర : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధికారులు


వెదురుకుప్పం: గురువులకు సన్మానం

అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యం


పింఛన్లు అందుకున్న లబ్ధిదారులతో మంత్రి రోజా

● నూతన పింఛన్ల పంపిణీలో మంత్రి రోజా

నింద్ర: అభాగ్యులకు అండగా ఉండి ఆదుకోవడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, క్రీడలశాఖమంత్రి రోజా అన్నారు. మంగళవారం స్థానిక సీఎల్ఆర్‌సీ భవనంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి 212మందికి పింఛన్లు పంపిణీ చేసి మాట్లాడారు. సామాజిక పింఛన్లతో భరోసా ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నో హామీలు ఇచ్చినా వాటిని అటకెక్కించి, ప్రజలను దగా చేశారని, జగనన్న మాత్రం ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని వాటిని సైతం నెరవేర్చి ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నారు. ప్రజలు దీనిని దృష్టిలో ఉంచుకుని మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, తహసీల్దార్ అమరేంద్రబాబు, వైస్ ఎంపీపీ శుభా, ఎంపీడీఓ అరుణ, కో-ఆప్షన్ సభ్యులు అనిల్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్, ఎంపీటీసీ విజేష్, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, సర్పంచ్ వసంతమ్మ, జిల్లా పార్టీ కార్యదర్శి మేరి, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, సాహిత్య అకాడమీ డైరెక్టర్ జయశ్రీ, నాయకులు సంపత్, మోతీలాల్, మహేష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి గోకులాష్టమి వేడుకలు


గోకులాష్టమి వేడుకలకు సిద్ధమవుతున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయం

కార్వేటినగరం: మండల కేంద్రంలో ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో 7వ తేదీ నుంచి గోకులాష్టమి వేడుకలను నిర్వహించనున్నట్లు టీటీడీ ఆలయ అధికారి సురేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ అధికారి మాట్లాడారు. ఏటా గోకులాష్టమి వేడుకలను టీటీడీ అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం పరిపాటి అన్నారు. 8వ తేదీ ఉట్లోత్సవం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కార్యక్రమాలు ఇలా..

గురువారం ఉదయం 5.45 గంటలకు సుప్రభాత సేవ, అనంతరం 5.45 నుంచి 7 గంటల వరకు శుద్ధి, తోమాల, కొలువు వంటి నిత్యకైంకర్యాలు ఉంటాయని, 7 గంటల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతిస్తామన్నారు. అలాగే ఉదయం 10 గంటల నుంచి 11 వరకు ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 6.30 నుంచి 7.30 వరకు నృత్య నివేదన ఉంటుందన్నారు. అలాగే 8వ తేదీ శుక్రవారం ఉదయం సుప్రభాతం, 7 గంటలకు మూల విరాట్‌కు తిరుమంజనం సమర్పణ, సాయంత్రం 5 నుంచి 7.30 గంటల వరకు గోపూజ, ఉట్లోత్సవం, ఉత్సవ మూర్తుల తిరువీధి ఉత్సవాలు ఉంటాయని తెలిపారు.

టీవీఎన్‌ఆర్ పురంలో ప్రభుత్వ స్థలం సర్వే


జాయింట్ సర్వే చేస్తున్న ఆర్డీఓ, అధికారులు

పాలసముద్రం: మండలంలోని నరసింహాపురం పంచాయతీ టీవీఎన్‌ఆర్ పురంలో కాలువ పరంబోకు భూములను ఆర్డీఓ సుజన, ఇరిగేషన్ శాఖ అధికారులు మంగళవారం జాయింట్ సర్వే చేశారు. ఇక్కడున్న 154 ఎకరాల కాలువ పోరంబోకు భూమిలో కొందరు రైతులు బోరు వేసుకుని కొన్నేళ్లుగా పంటలు సాగు చేస్తున్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన సమయంలో గ్రామస్తులు ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన నారాయణస్వామి కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ క్రమంలో గత నెల కలెక్టర్‌షన్మోహన్ టీవీఎన్‌ఆర్ పురం గ్రామాన్ని సందర్శించారు. ఆయన ఆదేశాల మేరకు అధికారులు జాయింట్ సర్వే చేశారు. దీనిపై ఆర్డీఓ సుజన మాట్లాడుతూ.. టీవీఎన్‌ఆర్ పురం గ్రామ పరిసరాల్లో 154 ఎకరాల ప్రభుత్వ కాలువ పోరంబోకు స్థలం ఉందన్నారు. 125 ఎకరాల్లో 97 మంది రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. తహసీల్దార్ బాబు, మండల సర్వేయర్ కిరణ్‌కుమార్, ఇరిగేషన్ ఎస్‌ఈ విజయకుమార్, పీఆర్‌ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, డీఈ జయచంద్రారెడ్డి ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో పీర్లపండుగ


ముస్లింలతో ఆర్టీసీ వైస్ చెర్మన్ విజయానందరెడ్డి

పాలసముద్రం: మండలం పరిధిలోని అబ్బాసనగర్ కాలనీ ముస్లింలు రాచపాళ్యం మసీదులో మంగళవారం పీర్ల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చెర్మన్ విజయానందరెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్‌రెడ్డి, బాబురెడ్డి, సర్పంచ్ సుబ్రహ్మణ్యం ఉన్నారు.

సింహ వాహనంపై ఆరేటమ్మ విహారం


సింహ వాహనంపై విహరిస్తున్న ఆరేటమ్మ

పుత్తూరు రూరల్: గ్రామ దేవత ఆరేటమ్మ సింహ వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఏటా పుత్తూరు గంగ జాతరకు ముందు వారం ఆరేటమ్మ బ్రహ్మోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం అమ్మవారికి భక్తులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి విశేష అలంకరణ చేసి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. రాత్రి 7 గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తిని పట్టు పీతాంబరాలు, విశేష స్వర్ణాభరణాలు, సుగంధ పరిమళభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి, సింహవాహనం కొలువుదీర్చి, మంగళవాయిద్యాలు, బాణసంచా మోత నడుమ పురవీధుల్లో ఊరేగించారు. ఇంటింటా కర్పూరహారతులిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ కె.మనోహర్‌రెడ్డి, సభ్యులు పర్యవేక్షించారు.

రేపు బందార్లపల్లెలో కృష్ణాష్టమి వేడుకలు

వెదురుకుప్పం: మండలంలోని కొమరగుంట పంచాయతీ బందార్లపల్లె గ్రామంలో ఉన్న రుక్మిణీ సమేత రాధాకృష్ణ ఆలయంలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహకులు, వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్ జగదీశ్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు విశేష పూజలు, సాయంత్రం 4.30 గంటలకు అన్నమాచార్య సంకీర్తనలు, 5.30 గంటలకు గోపూజ, గో ప్రదక్షిణ ఉంటాయన్నారు. రుక్మిణీ సమేత వేణుగోపాల స్వామికి పంచామృతాభిషేకం, స్నపన తిరుమంజనం, కల్యాణోత్సం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు అన్నీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


వైఎస్సార్ పోషణ కిట్ అందజేస్తున్న సీడీపీఓ పద్మజ

పుత్తూరు రూరల్: పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని సీడీపీఓ కె.పద్మజ అన్నారు. మంగళవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు చిరుధాన్యాలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకుంటే రక్తహీనత సమస్యను అధిగమించవచ్చన్నారు. రాగులు, సజ్జలు, జొన్నలు తీసుకోవడం వల్ల శరీరానికి మంచి పోషకాలు అందుతాయన్నారు. వైఎస్సార్ పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వై.రోజారమణి, హేమలత, విజయలక్ష్మి, నీరజ, అంగన్‌వాడీ కార్యకర్తలు గంగులమ్మ, హిమశైల, మహిళలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం


ఎస్‌ఆర్‌పురం: ఆరోగ్య సిబ్బందికి సూచనలిస్తున్నా డాక్టర్ రవిరాజు


కార్వేటినగరంలో..


పాలసముద్రం: అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

శ్రీరంగరాజపురం: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా టీకాల అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందితో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెస్ట్ అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మండల వైద్యాధికారి పల్లవి, సందీప్ రాజు, వైద్య సిబ్బంది గంగాదేవి, కవిత, చంద్రకళ, డేవిడ్ పాల్గొన్నారు.

కార్వేటినగరం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా టీకాల అధికారి రవిరాజు తనిఖీ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని.. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. గర్భిణుల నమోదు, పిల్లలకు టీకాలు వంద శాతం పూర్తి చేయాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట వైద్యులు గోపినాథ్, హేమశ్రీ ఉన్నారు.

పాలసముద్రం: పరిసరాల శుభ్రతతో దోమలను అరికట్టవచ్చని.. ఫలితంగా వ్యాధుల నుంచి బయటపడవచ్చని వైద్యాధికారి మోహన్‌క్రిష్ణ అన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు అంటు వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి పెరిగి మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వ్యాధులకు కారణం అవుతున్నాయని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. సీహెచ్‌ఓ జ్ఞానశేఖర్, సూపర్‌వైజర్ సుశీల పాల్గొన్నారు.

గంగజాతరకు అంకురార్పణ


జాతర బండ వద్ద అంకురార్పణ పూజలో నిర్వాహకులు

నగరి : పట్టణ పరిధిలో నిర్వహించనున్న గంగజాతరకు జాతర నిర్వాహకులు మంగళవారం అంకురార్పణ చేశారు. చావడి ప్రాంతంలో గంగమ్మను ఉంచే బండ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి సామాలమ్మ ఆలయం వద్ద పూజలు చేసి గ్రామంలో చాటింపు వేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు పురవీధుల్లో గెరిగ ఊరేగింపు, 12వ సాయంత్రం చావడి ప్రాంతంలో సంగీత విభావరి నిర్వహిస్తామని, అదేరోజు రాత్రి గంగమ్మ దేవతను ఊరేగింపుగా తీసుకువచ్చి వేపాకు పందిరికి చేరుస్తామన్నారు. 13వ బుధవారం పట్టణంలో గంగజాతర నిర్వహిస్తామన్నారు. ఆ రోజు సాయంత్రం బలి అన్నం ఉత్సవం, సూపర్‌స్టార్ డ్రమ్స్, చీరాలవారి భేతాళ నృత్యాల వేడుకల నడుమ గంగమ్మ అమ్మవారిని పొలిమేరకు తీసుకెళ్లి నిమజ్జనం చేస్తామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు నరసింహారెడ్డి, జ్యోతి రెడ్డి, ఆనం సురేష్, దయానిధి, కృష్ణారెడ్డి, గుణశేఖర్, జ్యోతి నాయుడు, ఆర్.బాబు, రామమూర్తి యాదవ్, గోపాల్ రెడ్డి, టీకేఎం శ్రీనివాసన్, ఇంద్రయ్య, శ్రీనివాసులు, ఆనం విజయలక్ష్మి, కోలాబాలాజీ, వెంకటముని తదితరులు పాల్గొన్నారు.